క్లుప్తంగా

గ్రంథాలయం తనిఖీ


గ్రంథాలయ రికార్డులను పరిశీలిస్తున్న కార్యదర్శి రమ

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆ శాఖ కార్యదర్శి రమ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలపై గ్రంథాలయాధికారి కృష్ణయ్యతో ఆరా తీశారు. గ్రంథాలయ పన్నులను వసూలు చేసి, పాఠకులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి ఉంచాలన్నారు.

నేడు చేనేతల సమావేశం

ధర్మవరం: పట్టణంలోని ప్రణవ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం చేనేతల రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నామని ధర్మవరం పట్టుచీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు గిర్రాజు రవి, గౌరవాధ్యక్షుడు పోలా వెంకటనారాయణ తెలిపారు. జాతీయ చేనేత అధ్యక్షుడు అనంత ప్రసాద్, కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్, మాజీ ఆప్కో చైర్మన్ చిరంజీవి హాజరుకానున్నారని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎంపిక

ధర్మవరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడుగా సాయిప్రకాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా రమాదేవి, దినేష్‌బాబును శనివారం ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కనకదాస విగ్రహ ప్రతిష్టకు తరలిరండి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

ధర్మవరం: పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఆదివారం నిర్వహించనున్న భక్తకనకదాస విగ్రహ ప్రతిష్టాపనకు కురబలు తరలిరావాలని మాలగుండ్ల మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విగ్రహ ప్రతిష్టాపన పనులను పరిశీలించి మాట్లాడారు. ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరవుతారన్నారు.

అండగా ఉంటాం

• ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


ముత్యాలప్పను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వేపకుంట ముత్యాలప్ప కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన వేపకుంటలో పర్యటించారు. తొలుత వైఎస్సార్‌సీపీ కార్యకర్త శ్రీరాములు నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముత్యాలప్పను పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

సచివాలయాల తనిఖీ


సిబ్బందికి సూచనలు ఇస్తున్న శివారెడ్డి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి 1,2, వెంకటగారిపల్లి, జగరాజుపల్లి సచివాలయాలను జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం, ఇళ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు, గ్రామాల్లో పారిశుద్ధ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ జోలికెళ్లొద్దు


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

బత్తలపల్లి: ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండి ప్రశాంతంగా జీవించాలని బత్తలపల్లి ఎస్‌ఐ పి.శ్రీనివాసులు గ్రామస్తులకు సూచించారు. పల్లెనిద్రలో భాగంగా శనివారం రాత్రి ఆయన గరిశలపల్లిని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. సమస్యలపై ఆరా తీశారు. గొడవలకు దూరంగా ఉంటూ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. గ్రామంలోకి కొత్తవారు ఎవరైనా వస్తే తమకు అప్పగించాలన్నారు.

మళ్లీ జగనన్నను గెలిపించుకుందాం


ధర్మవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు


కనగానపల్లి: తూంచర్లలో సంక్షేమ పథకాల బోర్డులను ప్రదర్శిస్తున్న ఎంపీపీ భాగ్యమ్మ, నాయకులు

ధర్మవరం: గడప గడపకూ సంక్షేమ ఫలాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 14వ వార్డులో శనివారం వై ఏపీ నీడ్స్ జగనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలతో జరిగిన లబ్ధికి సంబంధించి ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పేదకూ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో నవరత్నాలు పథకాలను సీఎం ప్రవేశపెట్టారన్నారు. ఇళ్లులేని నిరుపేదలు ఉండకూడదనే జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి ఇళ్లు నిర్మిస్తున్నారన్నారు. ప్రతినెల ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించుకోవాలని వివరించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కౌన్సిలర్ గజ్జల శివ, చింతా పెద్దయల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు చాంద్‌బాషా, సుబహాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ నరసింహులు, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనగానపల్లి: తూంచర్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సచివాలయ సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత నాగముని, డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపద యోజనతో జీవనోపాధి


చేపలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంతో జీవనోపాధి లభిస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్‌ను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఫిష్ ఆంధ్ర డైలీ యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న అనసూయమ్మకి రూ.10 లక్షలు డైలీ యూనిట్ మంజూరు చేయగా అందులో మత్స్యశాఖ నుంచి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 60 శాతం రూ.6 లక్షల సబ్సిడీ అందజేసి ప్రోత్సహించగా మిగిలిన రూ.4 లక్షలు రుణ సదుపాయం కల్పించామని నిర్వాహకులు తెలిపారు. ఫిష్ ఆంధ్ర డైలీలో లైవ్ చేపలు కట్ల, బంగారు తెగ, రోహు, రూప్‌చంద్, గడ్డి చేపలు, టైగర్ రొయ్యలు, వివిధ రకాల సముద్రపు చేపలైన టున, వంజరం, చందువాలు, కానాగడతలు, వివిధ రకాలైన ఎండు చేపలు, రొయ్యలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి, జిల్లా మత్స్యశాఖాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ మత్స్య పర్యవేక్షకులు జ్యోతి, వార్డు కౌన్సిలర్ జేసీబీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: ఏసుక్రీస్తు జీవితమే ప్రపంచానికి శాంతి సందేశమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో శుక్రవారం రాత్రి ఎబినేజర్ చర్చిలో పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఏఆర్ డీఎస్పీ విజయకుమార్, హిందూపురం రెవరెండ్ పాస్టర్ సంజీవరాయ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి క్యాండిల్ వెలిగించి సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దయ, కరుణ, దాతృత్వం కలిగిన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి దారి చూపుతున్నాయన్నారు. క్రిస్మస్ పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్ చెరువుభాస్కర్ రెడ్డి, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజన వెలికితీత


తలుపులలో నమూనాల ప్రదర్శన

ధర్మవరం రూరల్/ అమడగూరు/నల్లచెరువు/పుట్టపర్తి అర్బన్/ చెన్నేకొత్తపల్లి/తాడిమర్రి/తలుపుల/కనగానపల్లి: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని డీఈఓ మీనాక్షి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్ నాయక్ పాల్గొన్నారు. అమడగూరులో బయోడీజిల్ ఆవశ్యకత, చంద్రయాన్-3 ప్రయోగం, ఆక్సిజన్‌తో గ్యాస్ వినియోగంపై నమూనాలు తయారు చేశారు. ఉత్తమ నమూనాలను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ఎంఈఓ జిలాన్‌బాషా, హెచ్‌ఎం శ్రీధర్ బాబు పాల్గొన్నారు. నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన సి.రషీద్ ప్రదర్శించిన స్మార్ట్ స్ట్రీట్ లైట్స్, నల్లచెరువు జెడ్పీపాఠశాల విద్యార్థి ప్రదర్శించిన ఎయిర్ అండ్ వాటర్ పొల్యూషన్ నమూనాలు జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. ఎంఈఓ తిరుపాల్ నాయక్, ఎంఈఓ-2 చెన్నకేశవ కుమార్ పాల్గొన్నారు. పుట్టపర్తి ఎమ్మార్సీలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎంఈఓ-2 ప్రసాద్, ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఎంలు వెంకటేశు, నాగపద్మజ పాల్గొన్నారు. జెడ్పీహెచ్‌ఎస్ బీడుపల్లి, పుట్టపర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఈఓ-2 ప్రసన్న కుమారనాయుడు ప్రారంభించారు. తాడిమర్రి జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థి శరణ్య, దుర్గేశ్వరి, స్వాతి, జ్యోతి ప్రతిభ చాటారు. ఎంఈఓలు కృష్ణమోహన్, వెంకటేష్, ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజేశ్వరి పాల్గొన్నారు. తలుపులలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో అఖిల, హారిక, హరిత ప్రతిభ చాటారని హెచ్‌ఎం శంకర తెలిపారు. ఎంఈఓలు వెంకటరాముడు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. కనగానపల్లిలోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థులు పాల్గొని నమూనాలు ప్రదర్శించారు. ఎంఈఓ అరుణమ్మ, హెచ్‌ఎం లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వాణిజ్య విభాగం కార్యదర్శి


ఎమ్మెల్యే సిద్దారెడ్డితో అశ్వర్థనారాయణ

కదిరి టౌన్: వైఎస్సార్‌సీపీ వర్తక వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అశ్వర్థనారాయణ శనివారం ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చలో విజయవాడకు అనుమతివ్వండి

పుట్టపర్తి అర్బన్: డిమాండ్ల సాధనకు జనవరి 5న జరిగే చలో విజయవాడలో పాల్గొనేందుకు, ఈనెల 18న కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలకు అనుమతి మంజూరు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. ఈమేరకు శనివారం డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.

టార్పాలిన్ల పంపిణీ

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం బైరాపురంలో శనివారం 60 మంది రైతులకు వైఎస్సార్‌సీపీ నాయకులు టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క టార్పాలిన్ విలువ రూ. 2500 కాగా 50శాతం సబ్సిడీతో రూ.1250లకు అందించినట్లు తెలిపారు. అగ్రికల్చరల్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, వీఆర్‌ఓ రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు

బత్తలపల్లి: బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన మండల సీపీఐ శాఖ కార్యాలయాన్ని జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాటాలు చేయాలన్నారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, సీపీఐ నేతలు మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

అమడగూరు: పూలకుంటపల్లి, కొట్టువారిపల్లి, గుండువారిపల్లి, అమడగూరు గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ బూత్‌లను శనివారం తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎస్‌ఐ బలరామయ్య పరిశీలించారు.

విద్యుత్‌షాక్‌తో మహిళకు గాయాలు

ధర్మవరం రూరల్: చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామానికి చెందిన నరసమ్మ అనే మహిళ శనివారం తన ఇంటిలో నీళ్లు కాగబెట్టుకోవడానికి హీటర్ ఆన్ చేయగానే విద్యుదాఘాతానికి గురైంది. ఆమెను అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

హెచ్‌ఎంల బాధ్యతల స్వీకరణ

బత్తలపల్లి: బత్తలపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయురాలుగా నియమితులైన దేవరకొండ మాధవి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

పుట్టపర్తి: స్థానిక మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలికల గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా రమాదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించండి

కదిరి అర్బన్: పట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ ప్రమీల, సభ్యులు తహసీల్దార్ సునీత, సర్పంచ్ చలపతినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రూ.1.75 లక్షలతో ఆసుపత్రిలో వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి


రికార్డులు పరిశీలిస్తున్న సంస్థ చైర్‌పర్సన్ ఉమ

కనగానపల్లి: గ్రామ పంచాయతీ అధికారులు పన్ను సక్రమంగా వసూలు చేసి, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్‌ఎం ఉమ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, పుస్తకాలు పరిశీలించారు. పాఠకులతో మాట్లాడారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు అందరూ సహకరిస్తేనే గ్రంథాలయాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్‌ఎం మోహన్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి గోవిందు పాల్గొన్నారు.

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

నల్లమాడ: రాజకీయ పార్టీలు వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం డిమాండ్ చేశారు. చారుపల్లి, సీ.బడవాండ్లపల్లి, పోలంవాండ్లపల్లిలో శనివారం ఆయన పర్యటించారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు నాయకులు గోవిందరాజులు, జయచంద్రమోహన్, నాగార్జున, కిశోర్, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు

నల్లచెరువు: శ్రీపాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేషపూజలు నిర్వహించారు. స్వామివారిని అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

నేత్రపర్వంగా గ్రామోత్సవం


అయ్యప్పస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

బత్తలపల్లి: బత్తలపల్లిలో శనివారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నేత్రపర్వంగా సాగింది. అయ్యప్ప సేవాకమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప ఉత్సవ మూర్తికి గురుస్వామి సుకుమార్ స్వామి తొలిపూజ అనంతరం రథంలో స్వామివారి ప్రతిమను కొలువు దీర్చి ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో అయ్యప్ప శరణుఘోషతో పురవీధులు మార్మోగాయి. సంగాల సూరీ శ్వేత దంపతులు అన్నదానం చేశారు. అయ్యప్ప సేవా కమిటీ సభ్యులు జక్కంపూటి నాగభూషణ, జక్కంపూటి పురుషోత్తంచౌదరి, అక్కింప్రతాప్, రంగానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: స్థానికసొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో శనివారం అయ్యప్ప స్వాములు నిప్పుల్లో నడిచి భక్తిని చాటుకున్నారు. అయ్యప్ప స్వామిని అలంకరించి పూజలు చేశారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి బాధాకరం

ధర్మవరం అర్బన్: యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, పీడీఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి బాధాకరమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఆదిశేషు అన్నారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణనాయక్, హరికృష్ణ, సాయిగణేష్, ఆంజనేయులు, జనార్దన్, శివయ్య, వినయ్‌కుమార్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఆంజనేయులు, నాగేంద్రకుమార్, గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, ఆదిశేషు, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు